GOLCONDA TIMES NEWS

# గోల్కొండ టైమ్స్

Regd. by Govt of India
No.UDYAM-TS-20-0003208

www.golcondatimes.com | శనివారం 21, మార్చి 2026 | పేజీలు : 04

# తెలంగాణ బడ్జెట్

# రూ.3,24,234 కోట్లు

## 1.15 కోట్ల కుటుంబాలకు రూ.5 లక్షలతో జీవిత బీమా..

### కొత్త రుణాలకు రూ.73,383 కోట్ల ప్రతిపాదన

### వెనుకబడిన తరగతులసంక్షేమానికి12,511కోట్లు

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి రూ.4 వేల కోట్లు

ఐటీఐ, ఏటీసీల్లో చదివే విద్యార్థులకు నెలకు రూ.2 వేల ఉపకారవేతనం

జూన్ 2 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు
ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రకటన
ప్రీ ప్రైమరీ నుంచి ఇంటర్ వరకు విద్యార్థులకు అల్పాహారం
ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు నగదు రహిత ఆరోగ్య భద్రత పథకం
ప్రతి ఉద్యోగికి డిజిటల్ హెల్త్ కార్డు

అసెంబ్లీలో నాలుగోసారి బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క
శాసన మండలిలో బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి
దేశంలోనే తెలంగాణను నంబర్‌వన్‌గా నిలుపుతాం
రైతు సంక్షేమం, మహిళా సాధికారిత, యువతకు ఉపాధి వంటి వాటికి ప్రాధాన్యం
అసెంబ్లీకి ముందు కేబినెట్ భేటీ.. బడ్జెట్ ప్రతిపాదనలపై ఆమోదం

### సుస్థిరమైన అభివృద్ధే లక్ష్యం..

రైతు సంక్షేమం, మహిళల సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు, నైపుణ్యాలతో కూడిన నాణ్యమైన విద్య, ఆరోగ్యం, విద్యార్థులకు పౌష్టికాహారం, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్య తనిస్తూ, తెలంగాణను సుస్థిరమైన అభివృద్ధి వైపుకి నడిపించే లక్ష్యంతో 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ. 3,24,234 కోట్ల వ్యయంతో ప్రతిపాదించిన వార్షిక బడ్జెట్. "ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందించడమే పరిపాలన లక్ష్యం అని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చెప్పినట్టు, వారి అడుగుజాడల్లోనే పాలకులుగా కాకుండా సేవకులుగా పరిపాలన సాగిస్తున్నాం"

**- సీఎం రేవంత్‌రెడ్డి**



ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్నాం
రెండేళ్ల కాలంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేశాం
దేశంలోనే ఆదర్శవంతమైన పాలన అందిస్తున్నాం
రాష్ట్రాభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నాం

*– అసెంబ్లీలో ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క*

### భట్టి ప్రసంగంపై బీఆర్ఎస్ అభ్యంతరం

బడ్జెట్ రాష్ట్ర ప్రజల అవసరాలు తీర్చేలా లేదని విమర్శ, సభ నుంచి వాకౌట్

**గోల్కొండ టైమ్స్, తెలంగాణ బ్యూరో :**

2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. 2025-26 పద్దు రూ.3.04 లక్షల కోట్లు కాగా.. ఈ ఏడాది రూ.3.24 లక్షల కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టారు. రంగాల వారీగా కేటాయింపు వివరాలను భట్టి విక్రమార్క సభా వేదికగా వెల్లడించారు. ఈ బడ్జెట్‌లో ఆరు గ్యారెంటీలకు రూ.50,713 కోట్లు, ఆర్థికశాఖకు రూ.60,438 కోట్లు కేటాయించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్లు, సాగునీటి ప్రాజెక్టులు, పంచాయతీ రాజ్ వంటి కీలక శాఖలకు భారీగా నిధులు కేటాయించారు. హోంశాఖతో పాటు విద్య, పట్టాభివృద్ధి రంగాలకు పెద్దపీట వేశారు. అంత్యంత ప్రాధాన్యతమైన ఆర్థిక శాఖలకు రూ.60438 కోట్లు కేటాయించగా సాధారణ పరిపాలన శాఖకు రూ.1190 కోట్లు కేటాయించారు. ఉన్నత విద్యకు రూ.5443 కోట్లు, రాష్ట్రంలో శాంతి భద్రత పర్యవేక్షించే హోంశాఖకు రూ.11907 కోట్లు, పరిశ్రమలు, వాణిజ్యం రూ.3,747 కోట్లు, పట్టణాభివృద్ధి శాఖ రూ.17,907 కోట్లు, ప్రణాళిక శాఖ రూ.7971 కోట్లు, రెవెన్యూ శాఖకు రూ.4020 కోట్లు, మాధ్యమిక విద్య రూ.21,231 కోట్లు, రవాణాశాఖ రూ.4,491 కోట్లు కేటాయించారు. రైతు భరోసా పథకానికి రూ.18 వేల కోట్లు ఖర్చు చేయనున్నట్లు వెల్లడించారు. చేయూత పథకానికి రూ.14,861 కోట్లు.. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి రూ.5,500 కోట్లు.. మహాలక్ష్మి పథకానికి రూ.4,305 కోట్లు.. రైతులు పండించిన సన్న వడ్ల బోనస్‌కు రూ.3,500 కోట్లు.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించే ...

మిగతా 2లో...

## ఆరు గ్యారంటీలకు గోరి

హామీల అమలుపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు
ఇందిరమ్మ, రాజీవ్ గాంధీ పేరుతో ఉన్న పథకాలకూ నిధుల్లేవు
రాష్ట్ర బడ్జెట్ పై బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ఆరోపణ

**గోల్కొండ టైమ్స్, తెలంగాణ బ్యూరో :**

ప్రభుత్వం తాను ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ లో ఆరు గ్యారంటీలకు గోరి కట్టిందని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు విమర్శించారు. ఆరు గ్యారంటీల అమలు విషయంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. టెండర్ల మీద ఉన్న ప్రేమ పేదల మీద లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ పై ఆయన బీఆర్ఎస్ ఎల్పీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఇందిరమ్మ, రాజీవ్ గాంధీ పేరుతో పథకాలు ఉన్నా నిధులు మాత్రం కేటాయింపు లేదని ఎద్దేవా చేశారు. బడ్జెట్ ను చూస్తుంటే భట్టి బడ్జెట్ బోగస్ బడ్జెట్ అని అర్థమవుతోందన్నారు. గతంలో



నిధులు ఖర్చు చేయని పథకాలకు మళ్లీ నిధులు కేటాయించారని మీ ప్రభుత్వంలో స్కాములు తప్ప స్కీములు ఉన్నాయా అని ప్రశ్నించారు. పెట్టుబడులు, ఉద్యోగాల కల్పనపై శ్వేతపత్రం ఇవ్వాలని డిమాండ్ చేసినా పట్టించుకోలేదని మండిపడ్డారు. ఈ బడ్జెట్‌లో సకల జనులకు...

మిగతా 2లో...

## రాష్ట్రంలో విపత్తుల శిక్షణా కేంద్రం



అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు డిజాస్టర్ మేనేజిమెంట్ పై సమీక్షలో మంత్రి పొంగులేటి

02

## మావోయిజం నిర్మూలనకు తెలంగాణ ఆదర్శం



అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ఫ్యూడలిస్టిక్ సామాజిక, ఆర్థిక అసమానతులను రూపుమాపితేనే ఉద్యమం అంతం

02

## భద్రాచలం దేవస్థానం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

మూడు దశల్లో అభివృద్ధి పనులు

మాస్టర్ ప్లాన్‌పై చర్చించిన మంత్రులు

02

మంత్రులు పొంగులేటి, సురేఖ, తుమ్మల, వాకాటి

### పూర్తి స్థాయి బడ్జెట్ వివరాలివే

తెలంగాణ వార్షిక బడ్జెట్ రూ.3,24,234 కోట్లు
రెవెన్యూ వ్యయం రూ.2,34,406 కోట్లు
మూలధన వ్యయం రూ. 47, 267 కోట్లు
గతేడాది కంటే రూ.20 వేల కోట్లు అధికం
శాఖల వారీగా కేటాయింపులు (రూ. కోట్లలో)
విద్యాశాఖ -26,674
వైద్యారోగ్య శాఖ- 13,679
హోం శాఖ -11,907 కోట్లు
వ్యవసాయ శాఖ -23,179
విద్యుత్ శాఖ - 21,285
పౌరసరఫరాల శాఖ- 7,366
స్త్రీ, శిశు సంక్షేమం -3,143
ఎస్సీ అభివృద్ధి- 11,784
ఎస్టీ అభివృద్ధి- 7,937
మైనారిటీ సంక్షేమం-3769
ఇరిగేషన్ - 22, 615
మున్సిపల్ శాఖ -17,907
పశుసంవర్ధక శాఖ -1,529
రాజీవ్ యువ వికాసం -6,000
గృహ నిర్మాణం -7,430
ఐటీ శాఖ -875
చేనేత, జౌళి శాఖ -258
పరిశ్రమల శాఖ -3,490
పంచాయతీ రాజ్ -33,688
ఆర్ అండ్ బీ -12,789
న్యాయ శాఖ- 2,367
టూరిజం- 1,224
గోదావరి పుష్కరాలకు రూ. 500 కోట్లు కేటాయింపు
ఆరు గ్యారంటీలకు రూ.50,713 కోట్లు
గృహజ్యోతి - రూ.2,080 కోట్లు
రాజీవ్ ఆరోగ్యశ్రీ - రూ.1,143 కోట్లు
మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ - రూ.723 కోట్లు
ఇందిరమ్మ ఆత్మీయ భరోసా - రూ.600 కోట్లు
రైతు భరోసా - రూ.18 వేల కోట్లు
చేయూత - రూ.14,861 కోట్లు
ఇందిరమ్మ ఇళ్లు - రూ.5,500 కోట్లు
మహాలక్ష్మి పథకం - రూ.4,305 కోట్లు
వ్యవసాయ ఉత్పత్తులకు బోనస్ - రూ.3,500 కోట్లు
విద్యుత్ రాయితీ - రూ.14 వేల కోట్లు
కల్యాణలక్ష్మి పథకం - రూ.3,683 కోట్లు
ఉపకారవేతనాలు - రూ.4,343 కోట్లు

### మూసీ పునరుజ్జీవానికి రూ. 1500 కోట్లు...

మూసీ నది ప్రాజెక్టు కోసం రూ.1500 కోట్లు కేటాయిస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ కోసం రూ.5 వేల కోట్లు.. ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్య పథకం కోసం రూ.1,056 కోట్లు.. ఉస్మానియా యూనివర్సిటీకి రూ. వెయ్యి కోట్ల కేటాయింపులు చేసినట్లు భట్టి వివరించారు.



